ECHOES
INDIA

శ్రీ రామచంద్ర మిషన్ ®

జనవరి 2014

సంపుటి 7 సంచిక 1








**డిసెంబర్ 31, 2013 - జనవరి 1, 2014**


క్రిస్మస్ తరువాత మాస్టర్ గారికి కొంచెం జ్వరం వచ్చింది, ఇది డాక్టర్లకి చాలా ఆందోళన కలిగించింది. కానీ 30వ తేదీ సాయంత్రానికి వారి ఆరోగ్యము మెరుగుపడింది. చెన్నై మరియు ఇతర సెంటర్ల నుండి దాదాపు 8 వేల మంది అభ్యాసీలు నూతన సంవత్సరాన్ని జరుపుకోవడానికి వచ్చారు. అభ్యాసీల వసతికై మైదానంలో, ఇంకా డాబా మీదా అదనపు సదుపాయాలు ఏర్పాటుచేశారు. నూతన సంవత్సర సందర్భంగా, పిల్లలు, మెడిటేషన్ హాల్‌లో నృత్య ప్రదర్శన చేశారు, దీనిని మాస్టర్ వీడియో లింక్ ద్వారా చూశారు.


ఒకటవ తేదీ ఉదయము ధ్యానమందిరము, డాబా అభ్యాసీలతో పూర్తిగా నిండిపోయింది. మాస్టర్ వస్తారని ఎవరూ ఊహించలేదు, కానీ అందరినీ ఆశ్చర్యపరుస్తూ, వారు ధ్యాన మందిరానికి రావడం అభ్యాసీలను ఆనందపరిచింది. వారు రావడము, నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడము అందరిలో హర్షోల్లాసాలను కలిగించింది. ఇది నిజంగా మాస్టర్‌గారిచ్చిన కానుక. ఒక గంట సత్సంగ్ తర్వాత, అభ్యాసీలు మూడు పాటలు పాడారు, తరువాత ఎప్పటిలాగే మాస్టర్ స్పష్టంగా, ఉత్తేజవంతమైన స్వరంతో మాట్లాడారు.

ఒకప్పుడు ఋషులు కొన్ని వేల సంవత్సరాలపాటు ధ్యానము చేసేవారని చెప్తారు కాబట్టి ఎన్ని సంవత్సరాలు ధ్యానం చేశాము అన్నదానికి విలువలేదు. కానీ సహజ మార్గంలో, బాబూజీ చెప్పినట్లు ఒక్క జీవిత కాలంలోనే లక్ష్యాన్ని చేరుకోవచ్చు.

"మీరు కనీసం ఇప్పటికైనా మేల్కోవాలి, మీ హృదయంలో ఉన్న ద్వేషాన్ని, ఇతర మనుషులని తిరస్కరించడం, ఇతరులపై ముందే అభిప్రాయాలు ఏర్పరచుకోవడం మానేయండి. స్నోవైట్ కథలో మహారాణిలా మిమ్మల్ని మీరు అద్దంలో చూసుకోండి. తనలో ద్వేషము పెరగడము వల్ల, ఆ రాణి స్నో వైట్‌ని అంతం చెయ్యడానికి ప్రయత్నించింది. కాని మనం, సత్యదృష్టితో, మనల్ని మనం తెలుసుకోవాలన్న తపనతో, ఎంత అద్దంలో చూసుకొంటే అంతగా మనల్ని మనం బేరీజు వేసుకునే సామర్థ్యము కలుగుతుంది, తరువాత మన వికాసపథంలో ఒక్కొక్క అడుగూ ముందుకు వేసేలా మనల్ని సరిచేసుకోగలుగుతాం." అని అన్నారు. చివరిగా, "నా వద్ద మీ కోసం రెండు సందేశాలున్నాయి. ఒకటి 'సమయాన్ని వృథా చేయవద్దు', రెండు 'ఆయన ప్రేమించే అందరినీ ప్రేమించండి'" అన్నారు.


ఆ తరువాత మాస్టర్ ఆరుబయట ఎండలో కూర్చున్నారు, అప్పుడు ఒమేగాలో 11,12 వ తరగతిలో చదువుతున్న విద్యార్థులను కలిసారు. ఈ అద్భుతమైన రోజున, వారు పిల్లలతో మాట్లాడుతూ, అందరికీ శుభాకాంక్షలు చెబుతూ చాలా సమయం గడిపారు.












## భారతదేశంలో జోన్ల పునర్వ్యవస్థీకరణ

జనవరి 1, 2014 నుండి అమల్లోకి వచ్చేలా పూజ్య గురువర్యులు భారత దేశంలోని జోన్లన్నిటినీ ఇంకోసారి వ్యవస్థీకరించారు. ఈ చిత్రం దేశంలోని క్రొత్త జోన్లని చూపిస్తోంది, ఈ క్రింది పట్టికలో జోన్లని ఆయా జోన్ల ఇన్‌చార్జ్‌ల వివరాలని సూచించడమైనది.

| Zone | Zone Name | Zone-in-Charge | Proposed Email ID |
|---|---|---|---|
| 1 | హైదరాబాద్ మెట్రో | శ్రీ ఉల్లాస్ రావ్ కుంబ్లే (హైదరాబాద్) | zic.ap1@srcm.org |
| 1A | AP నార్త్ | శ్రీ మధుసూధనరావ్ కొత్తపల్లి (హైదరాబాద్) | zic.ap1a@srcm.org |
| 1B | AP కోస్టల్ నార్త్ | శ్రీ ఆదినారాయణ మొగంతి (విశాఖపట్నం) | zic.ap1b@srcm.org |
| 1C | AP కోస్టల్ సౌత్ | శ్రీ M R గంగాధర్ (నెల్లూర్) | zic.ap1c@srcm.org |
| 1D | AP సౌత్ | శ్రీ గంగాధర దొంతిరెడ్డి (హైదరాబాద్) | zic.ap1d@srcm.org |
| 2 | చెన్నై మెట్రో | కెప్టెన్ వినీత్ సింగ్ రావత్ (చెన్నై) | zic.tn2@srcm.org |
| 2A | తమిళనాడు నార్త్ | శ్రీ B S మురుగన్ (హుసూర్) | zic.tn2a@srcm.org |
| 2B | తమిళనాడు ఈస్ట్ | శ్రీ T S రఘురామ్ (తిరుచ్చి) | zic.tn2b@srcm.org |
| 2C | తమిళనాడు వెస్ట్ | శ్రీ T V విశ్వనాథ రావ్ (తిరుపూర్) | zic.tn2c@srcm.org |
| 2D | తమిళనాడు సౌత్ | శ్రీ రామనాథన్ రామచంద్ర (మదురై) | zic.tn2d@srcmorg |

continued..

# భారతదేశంలో జోన్ల పునర్వ్యవస్థీకరణ(contd..)

| Zone | Zone Name | Zone-in-Charge | Proposed Email ID |
|---|---|---|---|
| 3A | కేరళ సౌత్ | శ్రీ K U మోహన్ (త్రిశ్శూర్) | zic.kl3a@srcm.org |
| 3B | కేరళ నార్త్ | శ్రీ A K మోహన్ దాస్ (పాలక్కాడ్) | zic.kl3b@srcm.org |
| 4 | బెంగళూర్ మెట్రో | శ్రీ గిరీష్ తొట్లూర్ (బెంగళూర్) | zic.ka4@srcm.org |
| 4A | కర్ణాటక నార్త్ | డా. గజేంద్ర సింగ్ (గుల్బర్గా) | zic.ka4a@srcm.org |
| 4B | కర్ణాటక సౌత్ | శ్రీ మధుసూధన్ క్రిష్ణస్వామి (మైసూర్) | zic.ka4b@srcm.org |
| 4C | కర్ణాటక కోస్టల్ | శ్రీ సుబ్రాయ పాయ్ (విట్టల్) | zic.ka4c@srcm.org |
| 5 | ముంబయి మెట్రో | శ్రీ తుషార్ ప్రధాన్ (ముంబయి) | zic.mh5@srcm.org |
| 5A | మహారాష్ట్ర వెస్ట్ | శ్రీ సుభాష్ వైద్య (పుణె) | zic.mh5a@srcm.org |
| 5B | మహారాష్ట్ర సెంట్రల్ | శ్రీ అరుణ్ కుమార్ చౌహాన్ (ఔరంగాబాద్) | zic.mh5b@srcm.org |
| 5C | మహారాష్ట్ర విదర్భ | శ్రీ రాజేంద్రన్ రత్నం (పుల్గావ్) | zic.mh5c@srcm.org |
| 6A | గుజరాత్ నార్త్ | శ్రీ రాజేష్ అగర్వాల్ (అహ్మదాబాద్) | zic.gj6a@srcm.org |
| 6B | గుజరాత్ సౌత్ | డా. సురేంద్ర R అగర్వాల్ (సూరత్) | zic.gj6b@srcm.org |
| 7A | రాజస్థాన్ వెస్ట్ | శ్రీ వికాస్ ముఖి (జోధాపూర్) | zic.rj7a@srcm.org |
| 7B | రాజస్థాన్ ఈస్ట్ | శ్రీ మధుకర్ కొచ్చర్ (జైపూర్) | zic.rj7b@srcm.org |
| 8A | మధ్యప్రదేశ్ వెస్ట్ | శ్రీ నవీన్ మిశ్రా (ఉజ్జయిని) | zic.mp8a@srcm.org |
| 8B | మధ్యప్రదేశ్ ఈస్ట్ | మేజర్ జనరల్ (రిటైర్డ్) ఆనంద్ నారాయణ ముద్రే (జబల్పూర్) | zic.mp8b@srcm.org |
| 9 | న్యూ ఢిల్లీ మెట్రో | శ్రీ సుధీర్ మార్వా (న్యూ ఢిల్లీ) | zic.dl9@srcm.org |
| 10 | పంజాబ్ | మేజర్ జనరల్ (రిటైర్డ్) హర్బజన్ సింగ్ (చండీఘర్) | zic.pb10@srcm.org |
| 11A | జమ్ము & కాశ్మీర్ | శ్రీ సురేందర్ శర్మ (జమ్ము) | zic.hpjk11@srcm.org |
| 11B | హిమాచల్ ప్రదేశ్ | శ్రీ సురేందర్ శర్మ (జమ్ము) | zic.hpjk11@srcm.org |
| 12A | U P వెస్ట్ | శ్రీ అశోక్ కుమార్ గర్గ్ (మీరట్) | zic.up12a@srcm.org |
| 12B | U P – షాజహాన్‌పూర్ | శ్రీ ప్రభాత్ కుమార్ సిన్హా (బంకే గంజ్) | zic.up12b@srcm.org |
| 12C | U P – లక్నో | శ్రీ ఆశిష్ కుమార్ సింగ్ (కాన్పూర్) | zic.up12c@srcm.org |
| 12D | U P – అలహాబాద్ | శ్రీ ఆశిష్ కుమార్ సింగ్ (కాన్పూర్) | zic.up12d@srcm.org |
| 12E | U P ఈస్ట్ | శ్రీ అవదేష్ సింగ్ (గోరఖ్‌పూర్) | zic.up12e@srcm.org |
| 13 | వెస్ట్ బెంగాల్ – కోల్‌కత్తా | శ్రీ అజయ్ కుమార్ భట్టర్ (కోల్‌కత్తా) | zic.wb13@srcm.org |
| 14 | ఒరిస్సా | శ్రీ గంగాధర్ బెహెరా (భువనేశ్వర్) | zic.or14@srcm.org |
| 15 | అరుణాచల్ ప్రదేశ్, ఈస్ట్ అస్సాం, నాగాలాండ్ | శ్రీ ఈశ్వర్ ప్రసాద్ (తిన్‌సుకియా) | zic.arnl15@srcm.org |
| 16 | మేఘాలయ, వెస్ట్ అస్సాం, త్రిపుర, మణిపూర్, మిజోరం | శ్రీ ధనీచంద్ (గౌహతి) | zic.as16@srcm.org |
| 17 | బీహార్ | శ్రీ మనోజ్ తివారి (రాంచి / కోల్‌కత్తా) | zic.brjh17@srcm.org |
| 18 | ఉత్తరాఖండ్ | శ్రీ భుపేంద్ర సింగ్ చుఫల్ (అల్మోరా) | zic.uk18@srcm.org |
| 19 | చత్తీస్‌ఘడ్ | శ్రీ దీపక్ త్యాగి (రాయ్‌పూర్) | zic.ct19@srcm.org |
| 20 | జార్ఖాండ్ | శ్రీ మనోజ్ తివారి (రాంచి / కోల్‌కత్తా) | zic.brjh17@srcm.org |
| 21 | హర్యానా | శ్రీ సత్యనారాయణ్ మండల్ (న్యూ ఢిల్లీ) | zic.hr21@srcm.org |
| 22 | సిక్కిం, వెస్ట్ బెంగాల్ – నార్త్ | శ్రీ రవీంద్ర తెలాంగ్ (గాంగ్‌టాక్) | zic.si22@srcm.org |



## అక్టోబర్ 2013

చైనీస్ సెమినార్ ముగిసిన తరువాత, మాస్టర్ గారు వారి ఆరోగ్యం అంతగా సహకరించకపోవడం వల్ల అందరినీ కలవడానికి ఇబ్బందిపడ్డారు. వారి కాళ్ళ సమస్య ఇంకా ఉండి, పెద్దగా తగ్గు ముఖము పట్టలేదు. వారి మడమలు వాచి ఉండటము వలన, నడవ డము పూర్తిగా మానేశారు. డాక్టర్లు కూడా వాపు తగ్గేవరకు కాళ్ళను పైకి పెట్టి ఉంచాలని అన్నారు.

అక్టోబర్ 12 న బ్రేక్‌ఫాస్ట్ తరువాత తిరువళ్ళూర్‌లోని ఆశ్రమ భూమి గురించి వారు సుధీర్ఘంగా చర్చించారు, మాస్టర్ 45 నిముషాల పాటు గోల్ఫ్ కార్ట్‌లో ఆశ్రమమంతా తిరిగారు. నలుగురు సహాయపడినప్పటికీ, గోల్ఫ్ కార్ట్‌లో కూర్చోవడం వారికి చాలా కష్టమయ్యింది.

ఎండలో కూర్చోవడానికి చక్కని చోటు అవడంతో, మాస్టర్ సాయంత్రం వేళల్లో కాటేజీలో తన బెడ్ రూం వెనక కూర్చునేవారు.

అక్టోబర్ 13 న మాస్టరుగారికి నలతగా ఉండటము వల్ల సో॥ కమలేష్ సత్సంగ్ నిర్వహించి, కొన్ని పెళ్ళిళ్ళు కూడా చేశారు. అది దసరా, వారాంతము కావడంతో ఆశ్రమంలో చాలా మంది అభ్యాసీలు ఉన్నారు. కాటేజీ హాల్‌లో సో॥ సంస్కృత్ కణ్ణన్, సో॥ చక్రపాణి సమక్షములో ప్రశ్నోత్తర కార్యక్రమం జరిగింది; ప్రశ్నలు చాలామటుకు భగవద్గీతను, సహజమార్గాన్ని పోలుస్తూ అడిగినవి – వాటికి సో॥ కణ్ణన్ సమాధానాలిచ్చారు. తను వింటున్న ఒక చర్చకు మధ్యలో, మాస్టర్ తమ గదిలోనుండే తమ అభిప్రాయన్ని వెలిబుచ్చారు. మాస్టర్ గొంతు విని అందరూ ఆశ్చర్యపోయారు. "నాకు తెలిసిన, నేను అనుసరించిన పద్ధతుల్లో సేవ మాత్రమే లక్ష్యాన్ని చేరడానికి ఖచ్చితమైన మార్గము" అని మాస్టర్ చెప్పారు. కార్యక్రమం ముగిశాక, అందరూ వెళ్ళిపోయాక, మాస్టర్ కాటేజ్ హాల్‌కి వచ్చి ఆ రోజు ఉదయము పెళ్ళి జరిగిన జంటల్ని మరియు అక్కడున్న కొంతమంది అభ్యాసీలను కలిశారు.

అక్టోబర్ 16 న మాస్టర్ జరగబోయే ప్రిఫెక్ట్ సెమినార్ గురించి సుధీర్ఘ చర్చ జరిపారు. వారు కేవలము 'ప్రశిక్షకుల పని' గురించి మాత్రమే కాకుండా 'ప్రశిక్షకుల జీవితము' గురించి మాట్లాడారు.

### చైనీస్ పాఠాలు

ఒకరోజు మాస్టర్ బ్రేక్‌ఫాస్ట్ తరువాత బాగా అలసిపోయి, నిద్ర రాకపోవడంతో పడుకొని ఉన్నారు. ఇద్దరు సోదరీమణులు వారికి చైనీస్ పాఠాలు చెప్పారు. దానితో మాస్టర్‌గారిలో, తాజాదనము, నూతన ఉత్సాహము ప్రస్ఫుటంగా కనిపించాయి. తరువాత వారు ఆఫీసుకి వచ్చారు. భాషల పట్ల వారికి అంత ఆసక్తి ఎలా కలిగింది అని అడగ్గా, "చూడండి, నేను అందరినీ ప్రేమిస్తాను. అందుకే వారి గురించి, వారి సంస్కృతి గురించి తెలుసుకోవడానికి ప్రయత్నిస్తాను, వారితో మాట్లాడటానికి ప్రయత్నిస్తాను. కాబట్టి నేను వారి భాష నేర్చుకోవాలి." అని అన్నారు.

ఒకరోజు సాయంత్రము బాగా పొద్దుపోయిన తరువాత, చాలా మంది అభ్యాసీలు కాటేజ్ బయట వేచి ఉన్నారు. మాస్టర్ విశ్రాంతి తీసుకొంటున్నారు. వారు బయటకు వచ్చే అవకాశము చాలా తక్కువ. ఉన్నట్టుండి, మాస్టర్ 7 గంటల సమయంలో బయటకు వచ్చి అందరినీ కలిశారు. వారు హిందీలో మాట్లాడుతూ, "మీరందరూ చాలా దూరము నుండి ఆశ్రమంలో ఉండటానికి రావ డము నాకు చాలా ఆనందంగా ఉంది. చాలా మంది అభ్యాసీలు మణపక్కంలో స్వచ్ఛందముగా పని చేయడానికి వస్తున్నారు. అభ్యాసీలు ముందు తమ ఆశ్రమములో పని చెయ్యాలి, దాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి – ఆ ఆశ్రమము మీ ఇల్లు. దానిని పరిశుభ్రంగా ఉంచుకోండి. బాహ్య, అంతర్గత శుద్ధి సమ ప్రాధాన్యము కలవి." అని అన్నారు. ప్రేమ గురించి మాట్లాడుతూ ఒక ఉదాహరణ ఇచ్చారు, "కృష్ణుడు ద్వారకని వదిలి పె ళుతున్నప్పుడు, రాధ కేవలము తన కోసమే వేణువు వాయించమని అంటుంది.దానికి కృష్ణుడు నేనెప్పుడూ కేవలము నీకోసం మాత్రమే వేణువును ఊదుతాను, కానీ అందరూ వింటారు అని బదులిచ్చాడు."

### అక్టోబర్ 20, ఆదివారము

గీతాపఠన కార్యక్రమము తరువాత మాస్టర్ ఫ్రాన్స్‌లోని సైస్ సెంటర్ అభ్యాసీలతో మాట్లాడారు. సో. పాల్ జౌల్ సెమినార్ గురించి మాట్లాడుతూ, ఎంత ఉపయుక్తంగా ఉందో చెప్పారు. మాస్టర్ మాట్లాడుతూ, "ఈ సెమినార్ మిమ్మల్ని కొద్ది కొద్దిగా ఎలా ముందుకు తీసుకెళ్ళిందో నేను గమనించాను" అని అన్నారు. తరువాత, "ఇలాగే మీరు అందరికీ సహాయము చెయ్యాలి" అని అన్నారు. నేను ఎప్పుడూ చెప్పినట్లు, పురోగతి కేవలము మనకోసం



మాత్రమే కాదు. ఇది ఒక గొలుసుకట్టు లాంటిది. ఇలాంటి పురోగతిని వారు ఒక విశ్వవృక్షం లాంటిది, అన్నారు. ఈ విశ్వవృక్షంలో లెక్కలేనన్ని ఆకులు, కొమ్మలు, శాఖలు ఉన్నప్పటికీ, అవన్నీ ఒక్కటే. అవన్నీ చెట్టులో భాగమే, వేరు వేరు కాదు. "కాబట్టి, మనము దేనికైతే ఉద్దేశించబడ్డామో, దానిసే చేస్తున్నాము అన్న విషయాన్ని అర్థం చేసుకోవాలి. దీన్ని మాస్టర్ ఒక పరశువేదితో పోల్చారు. ఒక పరశువేది, కేవలం మిగతా వస్తువులను బంగారముగా మారుస్తుంది, నేను ఒక పరశువేదితో మరొక పరశువేదిని తయారు చెయ్యగలగడానికై చూస్తున్నాను."అని నా గురువు గారు అన్నారు. ఇలా చెప్తూ ఆయన, "నేను శిష్యులని తయారు చెయ్యను, మాస్టర్‌లని తయారు చేస్తాను. ప్రతి ఒక్కరూ మాస్టర్ కాలేరు, కానీ మాస్టర్‌లా కాగలరు" అని చెప్పారని మాస్టర్ అన్నారు. చివరిగా, "ఒక విధంగా మీ అందరితో ఉండటము నాకు సంతోషంగా ఉంది, కానీ మీతో ఇంకో విధంగా ఉండలేకపోవటము నాకు సంతోషముగా లేదు". తరువాత ఆయన, "నేను అక్కడున్నాను. నమ్మండి, నేను నా హృదయంలో మీ అందరితో ఉన్నాను " అని అన్నారు.

తమ ఆరోగ్యం గురించి మాట్లాడుతూ, నా ఆరోగ్యం బాగులేకపోయినప్పటికీ, నేను ఆలస్యంగా లేచినప్పటికీ, తయారయ్యి, బ్రేక్‌ఫాస్ట్ చేసి, వీల్ చెయిర్‌లో కూర్చున్నాను. "నేను ముందుకంటే తాజాగా ఉండడం మీరు చూడగలరు. కాబట్టి, నేను ఇలా చెయ్యగలిగితే, మీరు కూడా చెయ్యగలరు. జబ్బుగా ఉందని, అలసటగా ఉందని, ఫిర్యాదులు చెయ్యకండి. అలసిపోతే, లెవండి. నిరాశగా ఉంటే దాని నుండి బయటపడండి. అలాగే ఉండడం ప్రమాదకరం. సంకల్పశక్తితో మీ భౌతిక సమస్యలని అధిగమించండి." అని చెప్పారు.

## చెన్నైలో వర్షాలు

అక్టోబర్ 21 నుండి 23 వరకు చెన్నైలో భారీగా వర్షాలు పడడంవల్ల, మాస్టర్‌గారికి శ్వాస తీసుకోవడము కష్టంగా ఉండింది. బ్రేక్‌ఫాస్ట్ చేసిన తరువాత, ఆయన బలహీనంగా ఉండి, ఆక్సిజనేటర్ సహాయము తీసుకోవలసి వచ్చింది. మూడు సమావేశాలు ఒకదానితరువాత ఒకటి జరగాల్సిఉన్నప్పటికీ, మాస్టర్ అన్నింటికీ ఒకేసారి జరపమని సలహా ఇచ్చారు. కానీ సమావేశానికి రావలసిన వారు వేరు వేరు సమయాల్లో వచ్చారు. ఫ్రెంచ్ అభ్యాసీలు వచ్చి, ఫ్రాన్స్‌లో ఉన్న మూడు ఆశ్రమాలు, మణపక్కం మధ్య ఒకేసారి వీడియో కాన్ఫరెన్స్ జరపడం గురించి చర్చించారు.

తరువాత మాస్టర్ బయటకు వచ్చి, శిక్షణ తీసుకుంటున్న ఫెసిలిటేటర్స్‌ను ఉద్దేశించి మాట్లాడారు. అమానవీయతను వదిలి; నమ్రత, సరళత, దాతృత్వము వంటి గుణాలు సహజముగా అభ్యాసీలో ఉండాలని, సహజమార్గ సాధనలో అన్ని అంశాల పట్ల దృష్టి కేంద్రీకరించాలని మాస్టర్ నొక్కి చెప్పారు. ఉపన్యాసమయ్యాక, ప్రిఫెక్ట్‌లు కాబోయేవారు కూడా వచ్చి మాస్టర్ ముందు కూర్చున్నాక వారు అందరికీ సిట్టింగ్ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు; 35 నిమిషాల పాటు సాగిన ఆ సిట్టింగ్ తరువాత మాస్టర్ శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడ్డారు.

## ప్రశిక్షకుల శిక్షణా కార్యక్రమము

ప్రశిక్షకులు కాబోయే అభ్యాసీలు, రెండు వారాల పాటు జరిగే 'ప్రశిక్షకుల శిక్షణా కార్యక్రమానికి' వచ్చారు. ఇది ఒక కొత్త విధానము – వివిధ సెంటర్ల నుండి సిఫార్సు చేయబడిన ప్రశిక్షకులు కాబోయే వారందరూ వచ్చి శిక్షణలో పాల్గొంటారు. శిక్షణ చివరిలో వారిని ప్రశిక్షకులను చేస్తారు. రెండవ వారము అక్కడున్న 22 మంది మాస్టర్‌ని కలవగలిగారు. ప్రశిక్షకులు మొదట అభ్యాసీలని, సహజమార్గ సిద్ధాంతాలని పాటించడము వారికి నిబద్ధత మాత్రమే కాదని, అది ఒక 'ఒప్పందం' అని వక్కాణించి చెప్పారు. ఎంత మంది సక్రమంగా సాధన చేస్తున్నారని ఆయన అడిగారు. తరువాత వారు ఒక గంటపాటు సిట్టింగ్ ఇచ్చారు.








**అభ్యాసీలతో కలిసి**

ఈ మధ్య కాలంలో, మాస్టర్ తమ పడకగది వెనక, ఎండలో కూర్చొని బ్రేక్‌ఫాస్ట్ తీసుకొంటున్నారు. ఒకరోజు ఉదయం వారు ఇష్టంగా మాట్లాడుతూ, "GST కార్యక్రమాలు ఉన్నప్పుడు మిషన్‌లో జరుగుతున్న వాటన్నింటి నుండి నన్ను దూరంగా ఉంచారన్న భావన ఉంది. ఏం జరుగుతుందో నాకేమీ తెలిసేది కాదు, ఇదంతా కేవలము అలాంటి విషయాలతో నాకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశ్యంతోనే. అలాంటి వ్యవహారాల వల్ల ఇబ్బంది అయినా, నాకు ఇష్టమే." అని అన్నారు. అభ్యాసీలను తరచుగా కలవడం తనకు ఇష్టమని వారు అన్నారు. "చుట్టూ డాక్టర్లతో రోజంతా పడకగదిలో బంధించబడ్డప్పుడు నేను చాలా ఒంటరిగా ఉన్నానన్న భావన కలుగుతుంది" అన్నారు.

సాయంత్రము సత్సంగ్ తరువాత విదేశీ అభ్యాసీలను పిలిచి కాటేజీ వెలుపల వారిని కలిసారు; 30 నిమిషాల పాటు సాధారణంగా సాగిన సంభాషణ తరువాత, ఉన్నట్టుండి మాస్టర్ నిశ్శబ్దంగా ఉండిపోయారు. అభ్యాసీలు కూడా నిశ్శబ్దంగా ఉనారు. ప్రకృతి కూడా సహకరించినట్లు ఆ 15 – 20 నిమిషాల సమయము, స్థబ్ద స్థితిలో, సంపూర్ణ నిశ్శబ్దంతో ఉండింది. తరువాత, మాస్టర్ ఫ్రాన్స్‌లో మిషన్ గురించి మాట్లాడారు.

## నవంబర్ 2013

**వర్కింగ్ కమిటీ సమావేశము**

దీపావళి సందర్భముగా మాస్టర్‌గారి కాటేజ్‌లో వర్కింగ్ కమిటీ సమావేశము జరిగింది. సమావేశానికి ముందు, కొందరు మాస్టర్‌ని ఆఫీసులో కలిశారు. సో॥ జాకీ, సీత అడవుల పాలవడాన్ని దివ్యదృష్టితో చూసిన ఒక ఋషి గురించి అడిగారు. తను సీత భవిష్యత్తును మార్చి ఆ విషాదాన్ని తప్పించి ఉండవచ్చు కదా? అని అడిగారు. "అలా చెయ్యడము రాముని ప్రణాళిక కాకపోతే మార్చే వారు కాదు. ఇంకో విషయమేమిటంటే, మనము నిర్దిష్టమైన సంస్కారాలతో పుట్టాము, ఈ ప్రాపంచిక జీవితములో జరిగేదానిని మనము మార్చలేము. మనము వికాసం గురించి మాట్లాడినప్పుడు అది అధ్యాత్మిక వికాసం గురించై ఉండాలి కానీ భౌతిక వికాసం గురించి కాదు, అది ఎలాగైనా వృద్ధి చెందుతుంది." అని మాస్టర్ చెప్పారు. ఇంకా చెబుతూ, "రామునికి తనలో ఉన్న దైవత్వపు ఎరుక లేకపోవడంవలన అతన్ని ఒక అవతారమని అనే వారు. కృష్ణుడికి తన దివ్యత్వం గురించి తెలుసు. ఇది వికాసం చెందిన చైతన్యం; మన ప్రార్థన కూడా చైతన్య వృద్ధికై ఉండాలి" అన్నారు. రెండు గం॥ పాటు జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశాన్ని సో॥ కమలేష్ నిర్వహించారు. ప్రతి సంవత్సరము మూడో వంతు వ ంది కార్య నిర్వాహక సభ్యులు విరమణ తీసుకొని వారి స్థానాలను క్రొత్త వారితో నింపాలన్న మాస్టర్‌గారి ఆదేశాన్ని వారు తెలియజేశారు. అప్పుడే మాస్టర్ వీల్ చెయిర్‌లో అక్కడికి వచ్చి చివరగా కొన్ని సూచనలు చేశారు. తరువాత వారు భోజనానికి వెళ్ళారు.

**దీపావళి ఉత్సవాలు : నవంబర్ 2–3, 2013**

ఈ రెండు రోజులు 5000 కు పైగా అభ్యాసీలు సత్సంగ్‌లో పాల్గొన్నారు. నిర్వాహకులు ప్రణాళిక ప్రకారం దీనికి సిద్ధమై ఉన్నారు. శనివారం మాస్టర్ చాలా మందిని తన గదిలో కలిసారు. మాస్టర్ ఉల్లాసంగా ఉండి అందరినీ పలకరించారు. రెండు రోజులు మాస్టర్ సత్సంగ్ జరిపారు, సో॥ కమలేష్ క్రొత్తగా వచ్చిన విస్పర్స్ సందేశాలను చదివారు.

నవంబర్ 5 న మాస్టర్ వడకాంగుళం (తమిళనాడు లోపలిగా దక్షిణ భాగంలో ఉన్న ప్రాంతం) నుంచి వచ్చిన కొందరు అభ్యాసీలను కలిశారు, వారు అక్కడ నిర్మించిన ఆశ్రమాన్ని విరాళంగా ఇవ్వడానికి, వాటి పత్రాలను ఇవ్వడానికి వచ్చారు. 8 వ తేదీన

మాస్టర్ సో॥ కమలేష్‌తో నైతికత, ధార్మికత గురించి మాట్లాడారు. మిషన్‌పై ఉన్న చట్టపరమైన వివాదాల పట్ల వారు ఆందోళన వ్యక్తము చేశారు. వీటిని నా వారసునికి అప్పగించాలనుకోవడం లేదన్నారు.

### ఒమేగా చిన్నారులతో

ఫుట్‌బాల్ మ్యాచ్‌ను గెలిచి జాతీయ స్థాయిలో తదుపరి మ్యాచ్‌లకై వెళుతున్న ఒమేగా విద్యార్థులను నవంబర్ 9, శనివారాన మాస్టర్ కలిశారు. మాస్టర్ వారిని అభినందించి వారికి మేలు జరగాలని అభిలషించారు. "మీరు ఆటలను కేవలము ఆటగానే ఆడాలని, గెలవ డమే ప్రధానం కాదు. ఇద్దరు ఆడుతున్నపుడు ఒకరు ఓడిపోతారు, కానీ మన దృష్టి క్రీడా స్ఫూర్తిపైనే ఉండాలి" అని వారికి చెప్పారు.



### ఫ్రెంచ్ సెమినార్

నవంబర్ 10 , ఆదివారాన మాస్టర్ ఒకేసారి నైస్, మాంట్‌పెల్లియర్, ఇంకా పారిస్ ఆశ్రమ అభ్యాసీలను ఒకేసమయంలో చూడగలిగారు. దీనితో మాస్టర్ చాలా ప్రభావితులయ్యారు, భవిష్యత్తులో ఒక రోజు ఇంకా ఎక్కువ ఆశ్రమాలని, ఎక్కువ మంది అభ్యాసీలను ఒకే సమయంలో చూడగలిగి, అందరినీ ఉద్దేశించి మాట్లాడే రోజు వ స్తుందన్న నమ్మకాన్ని వెలిబుచ్చారు. ఒక చిన్న ఉపన్యాసము, సత్సంగ్ తరువాత ఈ కార్యక్రమము ముగిసింది. సాయంత్రం ఈ కార్యక్రమము ఆడిటోరియం బ్లాక్‌లో కొనసాగింది, సో॥ కమలేష్ ఫ్రాన్స్‌లోని మూడు ఆశ్రమాలతో సంభాషించారు. అది ఒక ప్రశ్నోత్తర కార్యక్రమము, సో॥ కమలేష్ ముందుగానే సిద్ధం చేసిన పది ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

### సో॥ మాధవ గృహంలో

మాస్టర్ నవంబర్ 11 నుండి 18 వరకు, ఆశ్రమం వెనుక ఉన్న సో॥ మాధవ ఇంటిలో ఉన్నారు. ఇది మాస్టర్‌కి ఒక మార్పు – వారు చాలా సంతోషంగా ఉన్నారు. 11 సాయంత్రాన మాస్టర్‌కి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రష్యన్ ఫెడరేషన్ కౌన్సిల్ జనరల్ Mr. నికోలాయ్ కూడా ఆహ్వానించబడ్డారు, మాస్టర్ వారి గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఒక రష్యన్ కళాకారిణి వివిధ సైజుల్లోనున్న ఇత్తడి ప్లేట్లతో, గంటలతో సంగీతాన్ని వినిపిస్తూ, "రష్యన్ సింగింగ్ బెల్స్" కార్యక్రమాన్ని ప్రదర్శించారు.

సో॥ మాధవ ఇంటిలో ఉన్నప్పుడు మాస్టర్ ఉదయము తన పని పూర్తయ్యాక, అక్కడున్న కొద్ది మందికి సిట్టింగ్ ఇచ్చేవారు.



వారు విశ్రాంతి తీసుకున్నాక , వివిధ సెంటర్ల నుండి పెద్ద సంఖ్యలో వచ్చే అభ్యాసీలకు సాయంత్రము వేళ సిట్టింగ్ ఇచ్చేవారు. వారితో కొద్దిసేపు మాట్లాడాక, ఫిజియోథెరపి చికిత్సకి వెళ్ళేవారు. మాస్టర్‌కి విశ్రాంతి, అభ్యాసీలను కలిసి సమయము గడిపే అవ కాశమూ దొరికాయి. వారు 18 న ఆశ్రమానికి తిరిగి వచ్చారు.

### తిరిగి తమ దినచర్యలో

శనివారము నవంబర్ 30, 2013 : ఉదయం మాస్టర్ తమ పనితో, చర్చలతో తీరిక లేకుండా ఉన్నారు. వారు పుస్తక ప్రచురణలను సంవత్సరములో క్రమంగా విడుదల చెయ్యాలని, ఇందువల్ల వాటిని ఒకేసారి కొనే భారము అభ్యాసీలపై ఉండదని గట్టిగా చెప్పారు.

తరువాత తిరుప్పూర్ గురించి మాట్లాడుతూ, క్రొత్త సంవత్సరంలో రాబోయే ఉత్సవాల గురించి చర్చ జరిగింది, లాలాజీ, బాబూజీ జన్మదిన వేడుకలను తిరుప్పూర్‌లో జరపాలని, మాస్టర్ జన్మదిన వే డుకలని కొత్తగా తీసుకున్న తిరువళ్ళూర్‌లో జరపాలని నిర్ణయించారు.




### ప్రయాణానించాలన్న కోరిక

మాస్టర్‌కు మళ్ళీ ప్రయాణించాలన్న కోరిక, మనకు ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. సో॥ కమలేష్, ఇతరులతో మాట్లాడేటప్పుడు ఇది స్పష్టంగా బయటకు కనిపిస్తుంది. వారు సో॥ కమలేష్‌తో, "నేను తిరిగి ఆరోగ్యంగా అయిన తరువాత, మనమిద్దరమూ వడకాంగుళం వెళ్ళాలి. నేను ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నాను. నేను జబ్బు పడటానికి ముందున్నప్పటి శక్తి కావాలి అంతే, అయితే, అనారోగ్యానికి ముందులాగా, ఒకరి చెయ్యి పట్టుకొని, చేతికర్రతో నాలుగు అడుగులు వేసే శక్తిని మళ్ళీ పొందాలి. " అన్నారు. వారి ప్రయాణానికి వివిధ మార్గాలను పరిశీలించి, చివరకు రోడ్డు ప్రయాణాన్ని, వెళ్ళడానికి మార్గాన్ని ఎన్నుకొన్నారు.

మరో సందర్భములో మిన్స్క్ వెళ్ళాలని చర్చించారు. మాస్టర్ తనతోపాటు వచ్చేవారి పేర్లను కూడా సూచించారు. వారు షాజహాన్‌పూర్‌కి కూడా వెళ్ళాలన్నారు. కానీ ఇది ఎవరికీ తెలియకుండా చెయ్యాలి, లేదంటే పెద్ద సంఖ్యలో అక్కడికి వచ్చే వారిని నియంత్రించడం కష్టమవుతుంది అని అన్నారు.

### పని పట్ల మక్కువ

వారిలోని ఇదే ఉత్సాహంతో ఆయన నిరంతరం పనిని తమ భాధ్యతగా తీసుకొంటారు. SMSF కార్యకలాపాలకై ఎవరినీ ఎందుకు నియమించలేదు అని అడగ్గా, "నేను అన్ని పనులూ చేయగలను" అన్నారు. "నేను పని చేస్తూ ఉన్నందువల్లనే ఇంకా జీవించి ఉన్నాను, లేదంటే నేను 5 సంవత్సరాల క్రితమే మరణించి ఉండేవాణ్ణి." అని చెప్పారు.

### మాస్టర్‌గారి నూతన ప్రాజెక్ట్ – తిరువళ్ళూరు

మాస్టర్ 113 ఎకరాల తిరువళ్ళూరు భూమిని, జులై 2014 లో తమ జన్మదిన వేడుకలను పర్యవేక్షించడానికి సో॥ PR కృష్ణని నియమించారు. మాస్టర్ SMSF మౌలిక సదుపాయాల నిర్మాణాన్ని, అక్కడ పుష్కలముగా నీళ్ళున్న, సారవంతమైన భూమిలో కొనసాగుతున్న వ్యవసాయాన్ని స్వయంగా చూస్తున్నారు.

సహజ్ సందేశ్: 2013.54

బుధవారము, డిసెంబర్ 18, 2013

ప్రియమైన సోదర సోదరీమణులారా,

ఈ సంవత్సరము (2014) మూడు ప్రధాన ఉత్సవాలను నిర్వహించాలని ప్రణాళిక చేశారు. అవి, ఫిబ్రవరి 2 న లాలాజీ మహరాజ్ పుట్టినరోజు (4 రోజులు, ఫిబ్రవరి 1నుండి 4 వరకు), ఏప్రిల్ 29 నుండి మే 1 వరకు బాబూజీ మహరాజ్ పుట్టినరోజు – ఈ రెండు ఫంక్షన్లు తిరుప్పూర్‌లోని D J పార్క్‌లో జరుగుతాయి. మన ప్రస్తుత అధ్యక్షుల జన్మదినోత్సవ వేడుకలు

జులై 23, 24, 25 తేదీలలో చెన్నై వద్ద ఉన్న తిరువళ్ళూర్‌లో జరుగుతాయి. తిరువళ్ళూరు స్థలాన్ని ఈ మధ్యే కొన్నారు, ఇది వ్యవసాయ భూమి, ఇంకా కన్వర్షన్ జరగవలసి ఉంది.

ఖర్చులు అధికంగా ఉన్న ఈ రోజుల్లో, నా సూచన ఏమిటంటే – అభ్యాసీలు ఈ మూడింటిలో ఏదో ఒక ఫంక్షన్‌కి వీలైనంత త్వరగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. తద్వారా ప్రతీ ఫంక్షన్‌కి ఎంత మంది వస్తారో మనకు తెలిసే అవకాశం ఉంటుంది.

ఇలా చేయడంవల్ల అభ్యాసీలు తమ కుటుంబసభ్యులందరితో హాజరుకాగలుగుతారు, లేదంటే కుటుంబంతో కలిసి అభ్యాసీలు మూడు ఫంక్షన్లలో పాల్గొనడం చాలా కష్టమవుతుంది. ఈ నివేదనని గంభీరంగా తీసుకొని వీలైనంత త్వరగా ఏదో ఒక ఫంక్షన్‌కి రిజిస్టర్ చేసుకోవాలని మనవి.

ఈ ఉత్సవాల్లో పాల్గొనలేని అభ్యాసీలు, వారి వారి స్థానిక సెంటర్లలోనే పాల్గొనవచ్చు. స్థానిక సెంటర్లలో ఈ ఉత్సవాలు ఒక్కరోజు ఉత్సవాలుగా జరుపుకోవడం జరుగుతుంది, అంటే ఫిబ్రవరి 2 న, ఏప్రిల్ 30 న మరియు జులై 24న. ఎప్పటిలాగే అవకాశమున్న అభ్యాసీలు తమ సమీప ఆశ్రమంలో పాల్గొనవచ్చు, లేకపోతే ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వాళ్ళు తమ తమ ఇళ్ళ వద్దే ఉండవచ్చు.

అందరికీ ఆశీర్వాదాలు

పి. రాజగోపాలాచారి

### క్రొత్త నియామకాలు

సో॥ పూర్ణమల్ బైంధ

ఆశ్రమ మేనేజర్, జైపూర్

## ప్రశిక్షకులతో సమావేశాలు

### క్రొత్త ప్రిఫెక్ట్‌ల శిక్షణా కార్యక్రమం, మణపక్కం



క్రొత్తగా ప్రిఫెక్ట్‌లు కాబోతున్న అభ్యాసీలను అవసరమైన స్థాయికి తీసుకు రావడానికీ, ప్రిఫెక్ట్ అయిన తరువాత వారి సేవలను మరింతగా మెరుగుపరచడానికి, ఒక క్రొత్త శిక్షణా విధానాన్ని మాస్టర్‌గారు ప్రవేశపెట్టారు. రెండు వారాల ఈ శిక్షణ, వారికి సాధన పట్ల సంపూర్ణమైన అవగాహననూ, వారి విధుల పట్ల వారికి ఉండవలసిన స్పష్టతనూ, అవసరమైన నిబద్ధతనూ వారిలో చేకూర్చే విధంగా తయారు చేయబడింది. అక్టోబర్, డిసెంబర్ నెలల్లో, ఇరవైరెండు మంది రెండు జట్లుగా, మణపక్కంలో ఈ శిక్షణను పొంది, ప్రశిక్షకులుగా సేవ చేయడానికి అనుమతి పొందారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులు, దేశంలోని అనేక ప్రాంతాలనుండి వచ్చినవారు. చాలా మంది, ప్రశిక్షకులు లేని కేంద్రాలనుండి వచ్చినవారు. మాస్టర్‌గారు వారితో వ్యక్తిగతంగా మాట్లాడడానికి సమయాన్ని కేటాయిస్తూ, వారికి సిట్టింగ్స్ ఇస్తూ, వచ్చే రోజుల్లో ప్రశిక్షకులుగా పనిచేయడానికి వారిని సిద్ధం చేసారు.

### లక్నో, ఉత్తర ప్రదేశ్

నవంబర్ ఇరవై నుండి ఇరవైనాలుగవ తేదీ వరకు బాబూజీ మెమోరియల్ ఆశ్రమం లక్నో లో ప్రిఫెక్ట్‌ల అనుభవాలను మరింతగా పెంపొందింప జేసి వారి అవగాహనను పెంచే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగు జోన్ల నుండి - ఎన్.సి.ఆర్, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్ (పశ్చిమ), ఉత్తర ప్రదేశ్ (మధ్య) ల నుండి 88 మంది ప్రశిక్షకులు హాజరయ్యారు. ఉపన్యాసాలు వినడానికే పరిమితం కాకుండా, తమ అనుభవాలను అందరితో పంచుకోవడం, ఆత్మావలోకనం చేసుకోవడం అన్నవి ప్రధానంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో, పాల్గొన్నవారు ఆత్మావలోకనం చేసుకోవడానికీ, అర్థం చేసుకోవడానికి మాస్టర్‌గారి ప్రసంగాలను ఉపయోగించారు. దీని ఫలితం, కార్యక్రమంలో పాల్గొన్న వారి వెలుగుతున్న ముఖాలలో కనపడింది. వారందరూ, పరిపూర్ణ మానవులుగా, నిజమైన అభ్యాసీలుగా నిబద్ధులైన ప్రశిక్షకులుగా తయారవ్వడానికి ప్రగాఢ సంకల్పం చేశారు.

### సోనిపత్, హర్యానా

ఇక్కడి ఆశ్రమంలో, నవంబర్ పదవ తారీఖున పదమూడు మంది ప్రిఫెక్ట్‌లు సమావేశమయ్యారు. కొన్ని రోజుల ముందు జరిగిన జోనల్-ఇన్-చార్జ్‌ల సమావేశంలో, సోదరులు కమలేష్ గారు విశదీకరించిన వివిధ అంశములను అక్కడి జోనల్-ఇన్-చార్జ్ అందరితో చర్చించారు. ఈ సమావేశం మధ్యాహ్నము ఒంటిగంట వరకు కొనసాగి భోజనానంతరం ముగిసింది.

### లూధియానా, పంజాబ్

నవంబర్ పదిహేడున పంజాబ్, చండీఘర్, అంబాలా, మండి డబ్వాలి లకు చెందిన సుమారు ఇరవైమంది ప్రిఫెక్ట్‌లతో , లూధియానాలో ఒక సమావేశము జరిగింది. జోనల్-ఇన్-చార్జ్ సో॥ రిటైర్డ్ మేజర్ జనరల్ హర్భజన్ సింగ్, ఈ సమావేశమునకు అధ్యక్షత వహించారు.

ఈ జోన్‌లోని ప్రశిక్షకులను, అభ్యాసీలను ఉత్సాహపరచి సక్రియాత్మకులను చేసే విషయాలపై జోనల్-ఇన్-చార్జ్ తమ దృష్టిని కేంద్రీకరించారు. వివిధ స్వయంసేవా కార్యక్రమాలు, శిక్షణా కార్యక్రమములు, పుస్తక పఠనము, నెలవారీ ప్రిఫెక్ట్‌ల సమావేశాలు, సంస్థ కార్యక్రమాలలో పిల్లలు పాల్గొనేలా చేయడం, అక్కడి పరిసరాలలో ఉన్న వారందరితో ఇష్టా గోష్ఠిలో ఆలోచనలను పంచుకోవడంలాంటి అంశాలను గురించి చర్చించారు. జోనల్-ఇన్-చార్జ్ ఇచ్చిన సందేశాన్ని అందరూ చక్కగా ఆకళింపు చేసుకొన్నారు.





# కార్యకర్తల ప్రయాణాలు

## జోనల్-ఇన్-చార్జ్‌ల దక్షిణ తమిళనాడులోని కేంద్రాల సందర్శన

అక్టోబర్ పంతొమ్మిదవతేదీన శ్రీవిల్లిపుత్తూర్ కు చేరుకున్న వెంటనే ప్రాంతీయ సమన్వయకర్త సో॥ ఎన్. ప్రకాష్, జోనల్-ఇన్-చార్జ్ సో॥





టి.వి.విశ్వనాధ రావు గార్లు , అభ్యాసులతో కలసి మొక్కలు నాటారు. తరువాత, అక్కడి సెంటర్ అభివృద్ధికోసం తీసుకోవలసిన చర్యల గురించి చర్చ జరిపారు. అక్కడి ప్రిఫెక్ట్‌లతో బాటు కలశలింగం విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, డెబ్భైమంది ఎం.బి.ఏ విద్యార్థుల కోసం ఒక ఓపెన్-హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఓపెన్-హౌస్ కార్యక్రమములు అన్ని కళాశాలల్లోనూ నిర్వహించాలని, సాధన పట్ల అభిలాష ఉన్న విద్యార్థులకు సహజమార్గ విధానంపై ఒక వారం సదస్సును నిర్వహించాలని విశ్వవిద్యాలయ ఉప కులపతి, రిజిస్ట్రార్ ప్రతిపాదించారు.

తరువాత అందరూ రాజపాళ్యం సెంటర్‌కు వెళ్ళి, సత్సంగ్ అయిన తరువాత ఒక ఇష్టాగోష్ఠిలో పాల్గొని, రాత్రి బస చేయడం కోసం విరుధునగర్ ఆశ్రమానికి బయలుదేరారు. అక్టోబర్ ఇరవైన సత్సంగ్ అయిన తర్వాత, విరుధునగర్, అరుప్పుకొట్టై కేంద్రాల అభ్యాసీలతో సమావేశమై, ఆశ్రమ వాతావరణం మెరుగుపరచే అంశాలపై దృష్టిని కేంద్రీకరించారు. ఉదయం పదకొండు గంటలకు, సో॥ రావు, ప్రకాష్‌లు తిరుప్పూర్ వెళ్ళడానికి బయలుదేరారు.

## జాయింట్ సెక్రటరీ దక్షిణ తమిళనాడు సందర్శన

నవంబర్ ఇరవైరెండున, సోదరులు ఎ.పి.దొరై, మానమదురై, శివగంగ, మేలూరు కేంద్రాలను సందర్శించి, సత్సంగ్‌లు నిర్వహించారు. అభ్యాసీలు అందరూ చర్చలలో పాల్గొని, సాధనలో తమకున్న అనుభవాలను పరస్పరం పాలుపంచుకోవడాన్ని ప్రోత్సహించారు.

నవంబర్ ఇరవైమూడున, ఆయన శ్రీవిల్లిపుత్తూర్‌ను వెళ్ళి, సత్సంగ్ తరువాత మాట్లాడుతూ, సహజ మార్గాన్ని అనుసరిస్తున్నప్పుడు మతాల, భాషల, కులాల, తెగల, ఆచార వ్యవహారాల దూరంగా ఉండాలని చెప్పారు. అభ్యాసీలు సహజ మార్గము మరియు నిరంతర స్మరణలను గూర్చి మాట్లాడడాన్ని ఆయన ప్రోత్సహించారు. సాయంత్రం నాలుగు గంటలకు ఆయన పశ్చిమ కనుమలు (వెస్టర్న్ ఘాట్స్) మొదలయ్యే ప్రాంతంలో ఉన్న సేతునారాయణపురం గ్రామాన్ని సందర్శించి, ఇరవై మంది హాజరైన ఓపెన్-హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పైన, ఆయన పెరైయూర్ ఉప-కేంద్రానికి వెళ్ళి, ఒక పరస్పర చర్చా కార్యక్రమాన్ని, సత్సంగ్‌ను నిర్వహించిన తరువాత మదురై వెళ్ళడానికి ప్రయాణమయ్యారు.

ఇరవైనాలుగో తేదీనాడు, మదురై ఇంకా పరిసర కేంద్రాలనుండి వచ్చిన 560 మంది అభ్యాసులతో సత్సంగ్ నిర్వహించారు. ఉదయం చర్చా గోష్ఠులు, అందరూ వారికి తోచిన ఏదో ఒక అంశాన్ని ఎంచుకొని దాని గురించి మాట్లాడే కార్యక్రమం జరిగాయి. మధ్యాహ్నం, ఆయన సహజమార్గాన్ని తమ తమ కేంద్రాలలో విస్తరింపజేయడానికి వారి ప్రణాళికలను గూర్చి మాట్లాడమని యువతను అడిగారు. సత్సంగ్‌తో ఆనాటి పూర్తి రోజు కార్యక్రమాలను ముగించారు.

## సోదరులు రాజేష్ రాథోడ్ ఉత్తర కర్ణాటక సందర్శన

నవంబర్ పదిహేను నుండి పదిహేడవ తేదీనాటి వరకు, సోదరులు రాజేష్ రాథోడ్ గారు ఉత్తర కర్ణాటక (జోన్-4 ఎ) క్రిందకు వచ్చే రాయచూర్, షోరాపుర్, సేడం, హమ్నాబాద్, బీదర్, గుల్బర్గా కేంద్రాలను సందర్శించారు. ఆయన, ఆరుగురు అభ్యాసీల బృందంతో కలసి ఈ కేంద్రాలకు వెళ్ళి సత్సంగ్‌లను నిర్వహించి, అభ్యాసీలను ఉద్దేశించి మాట్లాడారు.

గుల్బర్గా, దాని చుట్టుప్రక్కల కేంద్రాలనుండి వచ్చిన 250 మంది అభ్యాసీలతో పదిహేడవ తారీఖున గుల్బర్గా కేంద్రంలో పూర్తిరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు సత్సంగ్‌లు నిర్వహించబడ్డాయి. సో॥ రాజేష్ గారి ప్రసంగం తరువాత, అభ్యాసుల పరస్పర చర్చా కార్యక్రమం, ప్రిఫెక్ట్‌ల సమావేశం జరిగాయి. అన్ని కేంద్రములనుండి వచ్చిన అభ్యాసీలు, ఈ కార్యక్రమంలో ఎంతో ఆనందంతో పాలుపంచుకొన్నారు. మాస్టర్‌గారి ఉనికి, వారి ప్రేమలతో అక్కడి వాతావరణం నింపబడడాన్ని చాలా మంది అనుభూతి చెందారు.



## ఎమ్మిగనూర్, ఆంధ్ర ప్రదేశ్ – ఆశ్రమ ప్రారంభోత్సవం



నవంబర్ 3, దీపావళినాడు పూజ్య గురుదేవులు ఎమ్మిగనూర్ ఆశ్రమాన్ని ప్రారంభించారు. ఈ ఆశ్రమం ఆంధ్ర ప్రదేశ్ లో కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూర్‌లో ఆదోని రోడ్ దగ్గరగా ఉంది. రైలు, రహదారి మార్గం ద్వారా ఈ ఆశ్రమానికి చేరుకోవచ్చు. 2007 లో సో॥ అజయ్ భట్టర్ ఈ ఆశ్రమానికి శంఖుస్థాపన చేశారు. ఈ ఆశ్రమం 2.5 ఎకరాల విస్తీర్ణం లో ఉంది. ఆశ్రమం చుట్టూ 7 అడుగుల ఎత్తైన ప్రహరి గోడ ఉంది. ఈ ఆశ్రమం లో 400 మంది అభ్యాసిలకు సరిపోయే ధ్యాన మందిరం, వంటగది, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఆశ్రమానికి ఆనుకుని 6 ఎకరాల విస్తీర్ణంలో అభ్యాసీల కాలని ఉంది. పూజ్య గురుదేవులు ఆశ్రమ నిర్మాణం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్థానిక అభ్యాసీలకు తమ ప్రశంసలను తెలిపారు.



## ప్రాంతీయ సమావేశం, ఉత్తర కర్ణాటక

అక్టోబర్ 27 న బసవకళ్యాణ్ లోని శివయోగి కళాశాలలో, ఉత్తర కర్ణాటక ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. బసవకళ్యాణ్, బీదర్, హుమ్నాబాద్, బాల్కి, తనకుష్నూర్, గుల్బర్గా ప్రాంతాల నుండి 140 మంది అభ్యాసీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. స్థానిక అభ్యాసీలను సాధన పట్ల ప్రేరేపించి, మిషన్ గురించి మరింత అవగాహన కలిగించడం ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఉదయం సత్సంగ్ తరువాత కొందరు అభ్యాసీలు మాట్లాడారు. పిల్లలు, అభ్యాసీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం జరిగిన ఇష్టా గోష్టి (ఓపెన్ హౌస్) కార్యక్రమం లో 35 మంది పాల్గొన్నారు. భోజనానంతరం పూజ్య గురుదేవుల వీడియోను ప్రదర్శించారు. ఆ తరువాత ప్రశ్నోత్తర కార్యక్రమంలో, అభ్యాసీలు అడిగిన ప్రశ్నలకి సమాధానాలు తెలియజేశారు. బసవ కళ్యాణ్ అభ్యాసీలు నిర్వహించిన ఈ కార్యక్రమం అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉండి ఫలవంతంగా సాగింది.

## బాలల కార్యక్రమం, తూమకుంట, ఆంధ్ర ప్రదేశ్

ఇక్కడి జోనల్ ఆశ్రమంలో, అక్టోబర్ 6, 27 వ తేదీల్లో యువ అభ్యాసీలు 45 మంది బాలల కోసం ఒక పూర్తి రోజు కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ 6 న అక్కడి సెంటర్ ఇన్‌ఛార్జ్, ఆశ్రమమనేది పిల్లలు సోదర భావంతో కూడిన వాతావరణంలో ఒకరికొకరు దగ్గరై పెరిగే ప్రదేశమని వివరించారు. ఆశ్రమ వాతావరణం లో క్రమశిక్షణతో ఉంటూ ఉల్లాసంగా ఉండాలని పిల్లలకు విజ్ఞప్తి చేసారు. ఆశ్రమం లోని వివిధ విభాగాలను సందర్శించి, అక్కడి వాలంటీర్లతో సంభాషించడం పిల్లలకు, ఆశ్రమం తమది అన్న భావనను ఇచ్చింది. ఆ తరువాత, ఒక చిన్న నాటకం ప్రదర్శించారు. వాలంటీర్లు పిల్లలతో ఒక నిధిని వెదికే ఆటను ఆడించారు.

అక్టోబర్ 27 న జరిగిన పిల్లల కార్యక్రమంలో పిల్లలకి మొక్కల గురించి వివరించిన తరువాత, చిన్న పిల్లలు ఎంతో ప్రేమతో మొక్కలు నాటడం అందరినీ ఎంతో ఆనందపరిచింది. మాస్టర్‌గారు ఒమేగా పాఠశాలలో పిల్లకు ఇచ్చిన ఉపన్యాసం పిల్లలకి వినిపించారు. లంచ్‌కి వెళ్ళేముందు పిల్లలు చేసిన బెలూన్ డాన్స్ వాళ్ళని ఎంతగానో ఆనందపరిచింది. పిల్లలు రంగులు వేసిన ప్రమిదలను దీపావళి కానుకగా అందరికి పంచిపెట్టారు.

## అర్థం చేసుకో, అనుభూతి చెందు & వ్యక్తపరచు, బెంగుళూరు



నవంబర్ 24 న, బెంగుళూరులోని బనశంకరి ఆశ్రమంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అభ్యాసీలకు ఆధ్యాత్మిక అంశాలపై రచనా నైపుణ్యాన్ని కలిగించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఇందులో పాల్గొన్న వారిని తమకు నచ్చిన అంశాన్ని ఎన్నుకొని, మిషన్ ప్రచురణలను చదివిన తరువాత వ్యాస రూపంలో వ్రాయమని సూచించారు. 15 మంది అభ్యాసీలు తమ వ్యాసాలను సమర్పించారు. కార్యక్రమం లో పాల్గొన్న 100 మంది అభ్యాసీలు, రచయితల ప్రయత్నాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమం, మిషన్ ప్రచురణలను చదవడానికి ఎంతో సహాయపడిందని, తద్వారా పూజ్య గురు దేవుల స్మృతి లో ఉన్నామని పాల్గొన్నవారు చెప్పారు.

## యువత కార్యక్రమాలు

### తిరుచ్చి, తమిళనాడు



నవంబర్ 10,11వ తేదీలలో తిరుచ్చి ఆశ్రమం యువ అభ్యాసీలతో నిండి పోయింది. ఉదయం సత్సంగ్ తరువాత సో॥ రాజేష్ రాథోడ్, 'ఆత్మ చేసే ప్రయాణం' (Journey of the Soul) అనే అంశం మీద ఒక సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారికి ఇచ్చిన ప్రశ్నావళి స్వయం పరిశీలనాత్మకంగా, ఆలోచింపజేసే విధంగా ఉంది. మిగతా సెషన్స్‌లో లఘు చిత్రాలను ప్రదర్శించడం ద్వారా వారి అనుమానాలు నివృత్తి చేసి స్పష్టత కలిగించారు. మీ హృదయం చెప్పేది వినండి (లిజన్ టు యువర్ హార్ట్ / Listen to your Heart) అనే అంశంపై చర్చా కార్యక్రమం, మాస్టర్, మిషన్, మెథడ్‌లపై క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. యూత్ – ఎ టైం ఆఫ్ ప్రామిస్ అండ్ ఫర్ ఎఫర్ట్ (Youth - A time of promise and for effort) పుస్తకం నుండి తయారు చేసిన ఒక పి.పి.టి ని ప్రదర్శించారు. సాయంత్రం సత్సంగ్‌తో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న యువకులు సంపూర్ణమైన కృతజ్ఞతా భావం, ఏకత్వ భవం కలిగాయని అన్నారు.




### శ్రీ గంగానగర్

శ్రీ గంగానగర్ సెంటర్ లో జరిగిన ఒక రోజు కార్యక్రమం లో పదిహేనుమంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో, ఆలోచనలకు ఉన్న శక్తిని గురించి తెలిపే 'ఒక రహస్యం' (ది సీక్రెట్) అనే లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. మన ఆలోచనలు మన మీద ఎలా పని చేస్తాయి, అవి మన జీవితం మీద చూపించే ప్రభావం ఎలాంటిది, మన ఆలోచనలు మార్చుకోవడం ద్వారా మన భవిష్యత్తు ఎలా నిర్మించుకోవచ్చు అనే విషయాలు ఈ చిత్రం ద్వారా తెలిసాయి. మనం ఎలా తయారవ్వాలో దానికి అనుగుణంగానే మన ఆలోచనలను ఉండాలి అన్నదే దీని సారాంశం.

వివిధ అంశాలు వ్రాయబడ్డ చీటీలను అందరికీ పంచి, ఆ అంశాలపైన వారికి ఉన్న అవగాహన, అనుభవాల ప్రకారం వారి ఉద్దేశ్యాలను తెలిపే ఒక క్విజ్ కార్యక్రమం నిర్వహించబడింది. అభ్యాసీలు తమ అనుభవాలు తెలియజేశారు. సాధనను మెరుగు పరచుకోవడానికి, అనుమానాలు తొలగిపోయి,ప్రశ్నలు నివృత్తి అయ్యి, క్రొత్త విషయాలు తెలిసి, సాధన పట్ల సరైన అవగాహన ఏర్పడి, సాధనను సక్రమంగా చేసుకొనే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా అందరూ పొందారు.

### మానవ సంబంధాలపై సదస్సు: కొల్‌కత్తా

నవంబర్ 24 నాడు సోదరి స్నేహల్ దేశ్‌పాండే, బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, కొల్‌కత్తాలో, సహజ మార్గము – మానవ సంబంధాలు అనే అంశం మీద రెండు గంటల సదస్సు నిర్వహించారు. సంబంధమంటే ఏమిటి, సంబంధాల ప్రాముఖ్యత, ఉదార స్వభావంతో మన సంబంధాలలో సామరస్యతను, సమతుల్యతను పెంపొందించుకోవడం, 'ఇంకొకరితో అనుబంధం' ఏర్పరచుకోవడానికి అవసరమైన పైఖరికున్న ప్రాముఖ్యతల గురించి ప్రస్తావించింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు తమ తమ జీవితాల్లో జరిగిన సంతోషకరమైన సంఘటనలు, ఇంకా సంతృప్తికరంగా జరిగి ఉండగల్గిన సంఘటనల వివరాల పట్టికలను తయారు చేసుకొన్నారు. ఆ తరువాత, వారికి మానవ సంబంధాల మీద ఒక లఘు చిత్రాన్ని చూపించి, అందులోని సంబధాలలోని మంచి, చెడుల గురించి చర్చించుకోవాలని తెలిపారు. ఆ లఘుచిత్రాలలో అవగతమైన విషయాలు: ఎటువంటి షరతులూ లేని ప్రేమ, మోహ రాహిత్యము, విశ్వాసం, విధేయత, నమ్మకము, వినమ్రత, అనుసంధానులై ఉండం, క్షమ, ఓర్పు. HEART (Heart Energy Amplitude Resonance Test) తోనూ, Heart's code అన్న పుస్తకం చదవమని సూచించడం తోనూ ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమం, పాల్గొన్నవారికి మానవ సంబంధ బాంధవ్యాలు అవగాహన చేసుకోవడానికి ఎంతో దోహద పడింది.

### తిరుప్పూర్ – సహజ మార్గ యువత మణపక్కం సందర్శన

సెప్టెంబర్ 13 నుండి 15 వరకు, తిరుప్పూర్ సెంటర్ నుండి 188 మంది అభ్యాసీలు మణపక్కం ఆశ్రమాన్ని సందర్శించారు. వీరందరు ఆధ్యాత్మిక పురోగతి, సాధన అనే అంశాల మీద వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనుభవజ్ఞులైన పాత అభ్యాసీలతో ప్రశ్నోత్తర చర్చలు జరిపారు. ఆశ్రమంలో వివిధ స్వయంసేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 14, 15 తారీఖుల్లో పూజ్య గురుదేవులతో కొంత సమయం గడిపారు. అభ్యాసీలు అందరూ ఒక నూతన ఉత్తేజంతో, శక్తితో నింపబడి కనిపించారు.



## టూకీగా

### పొల్లాచ్చి, తమిళ్‌నాడు

డిసెంబర్ ఒకటవ తేదీన సోదరుడు అరుణాచలం, సోదరి సుమతి పూర్తిరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొద్దుటి సమయంలో, అందరూ ఒక చీటీ తీసుకొని దానిలో వ్రాసి ఉన్న అంశం మీద మాట్లాడే కార్యక్రమం, మధ్యాహ్నం ఒక క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం, పాల్గొన్నవారిలో కొత్త ఉత్సాహాన్ని నింపి, క్రమంతప్పకుండా, శ్రద్ధతో సాధన చేసి ఆధ్యాత్మికంగా ఎదగాలనే ఆకాంక్షను బలోపేతం చేసింది.



### దుర్గ్, ఛత్తీస్‌ఘర్



అక్టోబర్ ఇరవైన, జి.ఐ.టి.పి కార్యక్రమంలో అంశమైన 'క్లీనింగ్' కార్యక్రమానికి ముప్ఫైరెండు మంది అభ్యాసులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యాసులు, సాధనా విధానంలో సూచించిన దానికీ, తాము అనుసరిస్తున్న తీరునూ సరిచూసుకొని, తమ సాధనలో వచ్చిన తేడాలను గమనించి, సవరించుకునే అవకాశం దొరికిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం, సాధనపట్ల తమకున్న అవగాహనను పెంచుకోవడంలో సహాయపడిందని వారు



### జబల్పూర్, మధ్యప్రదేశ్

వ్యక్తిగత పురోగతి, ఆధ్యాత్మికత, విలువలతో కూడిన విద్య అనే అంశాలపై 'రేవా'లోని సైనిక్ స్కూల్, జయ్ జ్యోతి స్కూళ్ళల్లో ఆరవక్లాసు నుండి, పన్నెండవ క్లాసులలో చదువుతున్న పిల్లలు, టీచర్లు, అక్కడి కార్యాచరులకోసం ఒక వి.బియస్.సి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. విజయసాధన, ప్రేరేపణ, సరైన దృష్టి కోణాన్ని అలవరచుకోవడం, ఆధ్యాత్మికత వంటి అంశాలపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమాన్ని, పిల్లలు, స్టాఫ్ ఎంతగానో మెచ్చుకొన్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత చాలా మంది సాధనా పద్ధతిని గురించి వాకబు చేసారు.

### థానే, మహారాష్ట్ర

నవంబర్ పదహారున, నలుగురు ప్రిఫెక్ట్‌లు కోల్సెట్ రోడ్డు లోని లాఫ్టర్ క్లబ్ లో, హిందీలో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఇరవైయేడు మంది పాల్గొన్నారు. మనం, జరిగిపోయిన వాటి గురించి, జరగబోయే వాటి గురించి ఆలోచించకుండా, వర్తమానంలో జీవించటం ఎలాగో ధ్యానం మనకు నేర్పిస్తుందని, తద్వారా మనల్ని ఆందోళన లేకుండా (స్ట్రెస్ ఫ్రీ) చేస్తుందని నిర్వాహకులు విశదీకరించి చెప్పారు. సిట్టింగులు తీసుకోదల్చిన వారికి తమ సేవలు అందుబాటులో ఉంటాయని ప్రశిక్షకులు చెప్పారు.





### కూర్గ్ అభ్యాసుల మణపక్కం పర్యటన

నలభై అయిదు మందికి పైగా అభ్యాసులు నవంబర్ పందొమ్మిది నుండి ఇరవైమూడు వరకూ మణపక్కం ఆశ్రమాన్ని సందర్శించారు. కూర్గ్ ఆశ్రమం వృద్ధి చెందుతోందని వారిద్వారా తెలుసుకొన్న మాస్టర్ గారు చాలా సంతోషించారు. అభ్యాసులు ఆయనకు ఒక కూర్గ్ టోపి (కూర్గి పేట), వెండితో తయారుచేసి, బంగారు పూతపోసిన ఒక ఒర కత్తి (పీచె–కత్తి)లను సమర్పించారు.

ఆ తరువాత మాస్టర్ గారు సత్సంగ్ నిర్వహించారు. కూర్గ్ సెంటర్ ఇరవై యేళ్ళ నుండీ ఉన్నప్పటికీ, ఈ మధ్యనే అది ఊపందుకుంది. ఇప్పుడు అక్కడి మూడుచోట్ల (మడికెరి, కర్గుండ, విరాజ్‌పేట) లోని అభ్యాసీల ఇళ్ళల్లో సత్సంగ్ నిర్వహింపబడుతోంది.

## తిరుచ్చి, తమిళనాడు



అభ్యాసీలు మిషన్ ప్రచురణలను చదివేలా ప్రోత్సహించడానికి, సెప్టెంబర్ 2013 నుండి 'పుస్తకాలనుండి నేర్చుకోవడం (లెర్నింగ్ ఫ్రమ్ లిటరేచర్)' అనే ఒక కార్యక్రమం మొదలుపెట్టబడింది.

ప్రతి మూడవ ఆదివారపు రోజంతా అభ్యాసీలకోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ, ముందుగా నిర్ణయించుకొన్న ఒక పుస్తకం నుండి ఒక క్రొత్త ఆసక్తి కలిగేలా ఒక వైవిధ్యమైన క్విజ్ ను రూపొందించి, మాస్టర్ గారి సందేశాన్ని పంచుకోవటం జరుగుతోంది. ఒక్కో నెలకు ఒక్కో పుస్తకం చొప్పున ఇప్పటివరకూ 'సత్యోదయం', 'నా గురువర్యులు', 'మానవ వికాసంలో గురువర్యుల పాత్ర' వంటి పుస్తకాలు పూర్తిచేయటం జరిగింది.

ఈ కార్యక్రమం చాలా మందిని పుస్తకాలు చదవడానికి ప్రోత్సాహపరిచింది. పుస్తకాల విక్రయం పెరగడం దీనికొక ప్రత్యక్ష నిదర్శనం. ఈ కార్యక్రమం, అందరినీ తాము తమ ఆధ్యాత్మిక ప్రగతి బాటలో పొందిన అనుభవాలను హృదయపూర్వకంగా మిగతా అందరితో పంచుకొనేలా చేసింది. ఆ పుస్తకాలపై వారి అవగాహన కూడా ఎంతగానో పెరిగింది. ఈ కార్యక్రమం వల్ల, అందరిలోనూ కలసికట్టుగా ఉండాలన్న స్ఫూర్తి, సోదరభావం, ఆధ్యాత్మికత పట్ల మరింత అవగాహన అలవడ్డాయి.


## చిక్‌మగళూర్, దక్షిణ కర్ణాటక





చిక్‌మగళూర్ లో అక్టోబర్ 24 నుండి 26 వరకూ ఎ.ఐ.టి. కాలేజ్, బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్, యురేకా ఎకాడమి, ఎం.ఈ.ఎస్ కళాశాల, ఇంకా టి.ఎం.ఎస్. కాలేజీల్లో సో॥ మోహన్ దాస్ హెగ్డే ఓపెన్ హౌస్ కార్యక్రమాలను నిర్వహించారు. ఆందోళన లేని జీవితాన్ని గడపటానికి ఆధ్యాత్మికత, ధ్యానం యొక్క అవసరాన్ని తెలపటమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం.

26వ తేదీన జరిగిన హోమ్ గేదరింగ్ లో చిక్‌మగళూర్ సెంటర్ ను ఇంకా ఏ విధంగా వృద్ధి చేయవచ్చన్న విషయంపై చర్చ జరిగింది.27వ తేదీన హరిహరపురా, కడూరు నుండి వచ్చిన అభ్యాసీలు లయన్స్ భవన్ లో నిర్వహించబడిన సగం రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. సో॥ హెగ్డే 'సమతుల్య జీవనం' గురించి మాట్లాడుతూ, మాస్టర్ గారి జీవితం నుండి ఉదాహరణలను ఇస్తూ అందరికీ వివరించారు. దీనితర్వాత సాధనలో తమకు వచ్చే అవరోధాలను ఏ విధంగా అధిగమించాలనే దానిపై చర్చ జరిగింది. అభ్యాసి అయిన తర్వాత తాను పొందిన అనుభవాలను సో॥ రమాకాంత్ అందరితో పంచుకున్నారు. పాల్గొన్నవారందరికీ ఈ కార్యక్రమం చాలా నచ్చి, ఇటువంటివి ఇంకా జరగాలని ఆశిస్తున్నారు.

## క్రొత్త ప్రచురణలు




### డి వీ డిలు

హార్ట్‌స్పీక్ 2011 సంపుటి 2 (ఇంగ్లీష్)


ది నీడ్ ఆఫ్ ది టైం – (ఇంగ్లీష్)

పేరెంట్‌హుడ్ – (ఇంగ్లీష్)


### పుస్తకాలు




ప్రిన్సిపల్స్ ఆఫ్ సహజమార్గ్ – సంపుటి 13
(తమిళం)




ప్రేమ – మరణము
తెలుగు




ఫ్రూట్ ఆఫ్ ది ట్రీ
హిందీ




అభ్యాసీ డైరీ
హిందీ



ది స్పైడర్స్ వెబ్
సంపుటి 1
మళయాళం

## యోగాశ్రమం, సిలిగురి, పశ్చిమ బెంగాల్

## కాంతి కేంద్రం







ప్రకృతిలోని అన్ని వనరులను – ఆరోగ్యం, ఆస్తి, పేరు, ఐశ్వర్యం, అన్నింటినీ తిరిగి రాబట్టుకోగలం కానీ, గడచిపోయిన సమయాన్ని మాత్రం వెనక్కి తీసుకురాలేము, గుర్తుంచుకోండి.

పార్థసారథి రాజగోపాలచారి, జూలై 11, 2010, సిలిగురి.



సిలిగురి పశ్చిమ బెంగాల్‌కు ఉత్తర ప్రాంతంలో హిమాలయాలకు దిగువ భాగంలో ఉన్న ఒక చిన్న పట్టణం. ఇది ఈశాన్యానికి తలవాకిలిగా(గేట్‌వే) ఉంటూ, నేపాల్, బాంగ్లాదేశ్, భూటాన్ లతో సరిహద్దుల్ని పంచుకుంటుంది. ఇక్కడి ఆశ్రమం 'ఛోబభిత' అనే గ్రామంలో, 4.83 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇది ఇంచుమించు ఊరికి 12 కిలోమీటర్లు, రైల్వే స్టేషన్ కు 8 కిలోమీటర్లు, అలాగే ఎయిర్ పోర్టుకు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రదేశమంతా ప్రకృతి సౌందర్యంతో నిండి ఎంతో అందంగా ఉంటుంది. ఇక్కడినుండి మంచుతో కప్పబడిన కాంచన్‌జంగ పర్వతం కనిపిస్తుంది.

మాస్టర్ గారు గాంగ్‌టాక్ కు వెళ్ళేప్పుడు, నవంబర్ 2, 2009 న ఈ ఆశ్రమ స్థలాన్ని రిజిస్టర్ చేసారు. అక్కడనుండి తిరిగి వచ్చేటప్పుడు ఈ ఆశ్రమ నిర్మాణానికి అనుమతినిచ్చారు. ఆశ్రమాన్ని దాదాపు ఎనిమిది నెలల్లో పూర్తిచేసారు. ఇక్కడ మాస్టర్ గారి కాటేజి, 3000 చదరపు అడుగుల ధ్యాన మందిరం, 300 అభ్యాసీలకు వసతి ఉన్న డార్మిటరి, టాయిలెట్ బ్లాక్, భోజనాల స్థలమూ, 250 మందికి వండడానికి అనువున్న వంటగది ఉన్నాయి. రోడ్లు వేసి చాలా మొక్కల్ని నాటారు.

ఈ ఆశ్రమాన్ని మాస్టర్ గారు జూలై 11, 2010 నాడు, ఈశాన్య రాష్ట్రాలనుండి, నేపాల్ నుండి వచ్చిన సుమారు ఆరు వందల మంది అభ్యాసీలు అక్కడ సమావేశమై ఉండగా ప్రారంభించారు. సత్సంగ్ నిర్వహించిన తరువాత, మాస్టర్ గారు అందరినీ ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఆ ప్రసంగంలో ఆయన, ఈ ప్రదేశంలో సంస్థ అభివృద్ధి కోసం ఆశ్రమాన్ని ఉపయోగించాలని నొక్కి చెప్పారు. ప్రతి సంవత్సరం అక్కడ, అక్కడ కొండ ప్రాంతాల్లో ఉన్న అభ్యాసీలకోసం ప్రత్యేకంగా, రెండు మూడు సమావేశాలను నిర్వహించాలని ఆయన సూచించారు. ఆ సమయంలో వసతి, భోజన సదుపాయాలకయ్యే ఖర్చును సహజ్ మార్గ్ స్పిరిచ్యుయాలిటి ఫౌండేషన్ చూసుకుంటుందని ఆయన చెప్పారు. ఉద్ఘాటన అయినప్పటినుండి ప్రతి సంవత్సరం, సిలిగురి, అక్కడి దగ్గర ప్రాంతాల అభ్యాసీలకోసం ఈ ఆశ్రమంలో మాస్టర్‌ల జన్మదినోత్సవాలను జరుపుకోవడం జరుగుతోంది.





To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2013 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.